క్లుప్తంగా

పశు గణన ప్రారంభం



మాక్లూర్: మండల కేంద్రంలో శనివారం పశు గణన కార్యక్రమాన్ని మండల పశువైద్యాధికారులు కిరణ్‌దేశ్‌పాండే, ఉమా సహేర్ చేపట్టారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 28వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పశువులు, కోళ్లు, ఆవులు, కుక్కలు, గొర్రెలు, మేకలు, పందులు, బాతులు, గాడిదలు, గుర్రాలు వంటి అన్ని జంతువులను ప్రత్యేక యాప్ ద్వారా నమోదు చేసుకోనున్నట్లు తెలిపారు. పశు పెంపకందారులు గణన సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

ఆర్మూర్‌కు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు

మాక్లూర్/ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్‌ను ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి మంజూరు చేయించారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, బీజేపీ మండల అధ్యక్షుడు రమావత్ సురేష్ నాయక్ అన్నారు. ఆర్మూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మాక్లూర్‌లో సురేష్ నాయక్ పార్టీశ్రేణులతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి గెలిచిన తర్వాత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. నాయకులు ఆకుల శ్రీనివాస్, రోహిత్‌రెడ్డి, పోల్కం వేణు, పులి యుగంధర్, కలిగోట ప్రశాంత్, ఉదయ్‌గౌడ్, గంగోనే సంతోష్, గోవూరు ఒడ్డెన్న, చింత ప్రవీణ్‌రెడ్డి, గంగోనే వినోద్, శివలాల్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

26న చలో నిజామాబాద్

ఆర్మూర్‌టౌన్: కార్మిక హక్కుల సాధన కోసం ఈనెల 26న దేశవ్యాప్తంగా నిరసన నిర్వహించాలని ఎస్‌కేఎం, ట్రేడ్ యూనియన్ సంఘాల పిలుపుమేరకు 'చలో నిజామాబాద్' నిర్వహించనున్నట్లు ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి దాసు తెలపారు. పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 26న నిర్వహించే నిరసన కార్యక్రమంలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు సూర్య శివాజీ, ధనలక్ష్మీ, ప్రిన్స్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



రుద్రూర్: మండలంలోని రాయకూర్, రుద్రూర్ సింగిల్ విండోల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను శనివారం మండల వ్యవసాయ అధికారి సాయికృష్ణ తనిఖీ చేశారు. విండోల వద్ద నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. కృత్రిమ కొరత సృష్టించవద్దని, రైతులకు అవసరమగు ఎరువులను అందుబాటులో ఉంచాలని కార్యదర్శులకు సూచించారు. వ్యవసాయ విస్తీర్ణాధికారి వెంకటేష్, విండో సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



రుద్రూర్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఈవో శంకర్ సిబ్బందికి సూచించారు. పోతంగల్ మండలంలోని కారేగాం, హెగ్డోలి ప్రాథమిక పాఠశాలలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడ్డ విద్యార్థులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. వంటగది పరిసరాలను శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు.

రూ. 6వేల పింఛన్ ఇవ్వాలి



బోధన్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలు ఇవ్వాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం సాలూరలో తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి, అధికారికి వినతిపత్రం అందించారు. అలాగే కుమ్మన్‌పల్లి, సాలంపాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న బోధన్ సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదుట ధర్నా తలపెట్టామని నాయకులు తెలిపారు. వేదిక జిల్లా సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి సర్కారు కృషి



మాక్లూర్‌లో..



దేగాంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలోని రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పార్టీ నాయకులు అన్నారు. సన్నరకం వడ్లు క్వింటాలుకు రూ.500 బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శనివారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ శ్రేణులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇస్తూ రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసిందన్నారు. అన్నదాతల శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం అన్నారు. అనంతరం టపాసులు కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచి పెట్టారు. ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



సాలూర మండల కేంద్రంలో..



నందిపేటలో..

బీజేపీ శ్రేణుల సంబురాలు



ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు



పోతంగల్‌లో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో బీజేపీ నాయకులు సంబురాలు నిర్వహించారు. మహారాష్ట్రలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరుగగా, శనివారం ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించటంతో వారు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు నిర్వహించారు. టపాసులు కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈసందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. దేశమంతా మోదీ ప్రభావం కనిపిస్తుందని అన్నారు. బీజేపీతో దేశం అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

పార్టీకి అఖండ విజయాన్ని అందించిన మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బోధన్ పట్టణంలో..



మాక్లూర్‌లో..

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



కోటగిరిలో ఓటరు నమోదును పరిశీలిస్తున్న బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



మోస్రా మండల కేంద్రంలో..

రుద్రూర్: 18ఏళ్లు నిండిన యువత, అర్హులైన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. కోటగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను శనివారం వారు పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అర్హులైన వారు తమ పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించి ఫారం 6ద్వారా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. తహసీల్దార్ గంగాధర్, ఎంఈవోలు శ్రీనివాస్ రావ్, శంకర్ ఉన్నారు.

వర్ని: మోస్రాలో పోలింగ్ కేంద్రాలను బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి శనివారం పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసి ఉంచాలని స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

హామీలను నెరవేర్చాలి



రెంజల్(బోధన్): ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని నీలా గ్రామంలో శనివారం వారు కాంగ్రెస్ హామీలపై ఇంటింటి ప్రచారం నిర్వహించి, అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హామీలను నెరవేర్చలేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. నాయకులు నసీర్, గంగాధర్, పోశెట్టి, ఆజన్న, ప్రమీలా, మమత, వీరమణీ, వందన, సాయిలు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి



ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న కమిషనర్ రాజు



వర్ని మండల కేంద్రంలో..

ఆర్మూర్‌టౌన్: సమగ్ర కుటుంబ సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ రాజు సూచించారు. పట్టణంలో సర్వే ఆన్‌లైన్ నమోదును శనివారం ఆయన పరిశీలించారు. ఆర్మూర్‌లోని మున్సిపల్ కార్యాలయంతోపాటు నరేంద్ర డిగ్రీ కళాశాలలో సర్వేకు సంబంధించిన డాటా ఎంట్రీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 27 వరకు డాటా ఎంట్రీ పూర్తి చేయాలని ఉన్నతాధికారుల అదేశాలు ఉన్నాయన్నారు. మొత్తం డాటాను ఎంట్రీకి ఇంకా 20మంది అవసరమని ఎవరైన ఆసక్తిగల వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

వర్ని: వర్ని ఎంపీడీవో కార్యాలయంలో సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదును శనివారం ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆయన సూచించారు. 34 మంది ఆపరేటర్లతో డాటా ఎంట్రీ చేయిస్తున్నట్లు వెల్లడించారు. తహసీల్దార్ సాయిలు, ఎంపీవో మారుతీ తదితరులు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా చేపట్టాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు సక్రమంగా చేపట్టడం లేదని, అధికారులు స్పందించి వెంటనే సక్రమంగా నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈమేరకు నందిపేటలో శనివారం వారు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు మధ్యలో వదిలేసిన దర్గాను తొలగించాలని డిమాండ్ చేశారు. దర్గా తొలగించకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలతోపాటు రాంనగర్ కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కాంట్రాక్టర్ చేస్తున్న నిర్లక్ష్యపు పనులను ఆర్ అండ్‌బీ అధికారుల పట్టించుకోవడం లేదన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని ప్రజల సౌకర్యార్థం రోడ్డు మధ్యలో వచ్చే నిర్మాణాలను తొలగించాలని కోరారు. ఎస్సై హరిబాబు ఘటన స్థలానికి వెళ్లి ఆందోళనను విరమింపజేశారు. అనంతరం తహసీల్దార్ ఆనంద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్‌ఐలకు ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



బోధన్‌టౌన్(బోధన్): విద్యార్థులు మద్యపానం, మాదక ద్రవ్యాలు, దూమపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సైకాలజిస్ట్, బిహేవియరల్ స్కిల్స్ కోచ్ సంద్ర సుధీర్ అన్నారు. పట్టణంలోని ఇందూర్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు బ్రైట్ ఫ్యూచర్, బ్రియంట్ కెరీర్‌పై మోటివేషన్ సెమినార్‌ను నిర్వహించారు. ఈసెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. విద్యార్థులు తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మాటలను తప్పనిసరిగా వినాలని సూచించారు. కరస్పాండెంట్ కోడాలి కిశోర్‌కుమార్, శ్రీనివాస్, రామారావు, స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



పోతంగల్‌లో మాలల సింహ గర్జన వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



నవీపేట మండల కేంద్రంలో..

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో శనివారం మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మాలల సింహ గర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాహుల్, వీరు మాట్లాడుతూ.. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహ గర్జన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు దాసరి శ్యామ్, విద్యాసాగర్, యాదవ్ రావ్, నాగనాథ్, భీమ్ రావ్, సుధాకర్, సురేష్, సుభాష్ పా ల్గొన్నారు.

నవీపేట: మండల కేంద్రంలో శనివారం మాలల సింహగర్జన వాల్ పోస్టర్లను మాల మహానాడు ప్రతినిధులు ఆవిష్కరించారు. నాయకులు ఎల్లం, సంగెం శ్రీనివాస్, ప్రవీణ్, బుచ్చన్న, గౌరురాజు, సతీష్, మోహన్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిస కావద్దు



మోర్తాడ్: ఎవరు కూడా చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఏర్గట్ల ఎస్సై రాము సూచించారు. మండలంలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం విద్యార్థులకు కళాజాత కార్యక్రమం ద్వారా సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. కళాకారులు వివిధ రూపాల్లో దురలవాట్లకు ఎలా దూరం ఉండాలో వివరించారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

పోషకాలున్న ఆహారం ఇవ్వాలి



కమ్మర్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని ఎంఈవో ఆంధ్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలతో మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. వంటగదితోపాటు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డిసెంబర్ 4న జరిగే న్యాస్ పరీక్షకు 3,6,9వ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు.పదో తరగతి విద్యార్థులను పక్కడ్బందీగా పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు.

పనుల్లో నాణ్యత లోపించొద్దు

మోర్తాడ్: రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో నిర్మిస్తున్న వంతెన పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డి సూచించారు. మోర్తాడ్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే మార్గంలో గతంలో నిర్మించిన వంతెన కూలిపోవడంతో తాము ఎంతో కృషి చేసి ఎంపీ అర్వింద్ ద్వారా మరోసారి నిధులను విడుదల చేయించామని చెప్పారు. పనుల్లో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తీసుకునేలా ఒత్తిడి చేస్తామని చెప్పారు. నాయకులు గంగారాం, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ **శివాలయ నిర్మాణానికి భూమిపూజ**



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మాల్లారెడ్డి చెరువు సమీపంలో వెలిసిన స్వయంభూ లింగానికి నూతన ఆలయం కోసం శనివారం మంగిరాములు మహారాజ్ భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణం త్వరితగతంగా పూర్తిచేయాలని ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులను కోరారు. కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

■ **నేటి నుంచి భీమన్న ఉత్సవాలు**

బాల్కొండ: ముప్కాల్‌లో నాయక్‌పోడ్ రెండవ పంత ఆధ్వర్యంలో ఆదివారం నుంచి భీమన్న ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ నాయక్‌పోడ్ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం గదాలు గుట్ట దిగుట, సోమవారం గదాలు గ్రామంలో ఊరేగింపు, గంగాస్నానం, మంగళవారం ఆలయం వద్ద అగ్నిగుండం, పూజలు, అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

■ **ఘనంగా సత్యసాయి బాబా జయంతి**



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో సత్యసాయి బాబా జయంతిని శనివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బాబా చిత్రపటాన్ని పల్లకీలో ఊరేగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి బోధన్ కమిటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, కమిటీ ప్రతినిధులు మత్తయ్య, జగన్నాథ శర్మ, కిశోర్, అశోక్, అన్నపూర్ణ, హేమలత, సూర్యకుమారి, విజయ భక్తులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

వంటగ్యాస్ వినియోగంపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థినులకు శనివారం వంశీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో వంట గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఏజెన్సీ నిర్వాహకులు కోటపాటి నర్సింహనాయుడు, మేనేజరు రవి, సిబ్బంది భూమేశ్వర్, రుక్మాజి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

అరుణాచలానికి బస్సు ప్రారంభం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ డిపో నుంచి అరుణచలంకు బయలుదేరుతున్న బస్సుకు శనివారం ఆర్టీసీ డిప్యూటీ ఆర్‌ఎం శంకర్ పూజలు నిర్వహించి ప్రారంభించారు. డిపో మేనేజర్ రవికుమార్, ఎస్‌టీఐ పారు, ఎంఎఫ్ గంగాకిషన్, డిపో ఏడీసీలు చక్రవర్తి, అశోక్, నర్సయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై 1912కు కాల్ చేయాలి

ఎడపల్లి(బోధన్): మండలంలో రైతులు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్‌సమస్యలపై టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు కాల్ చేయాలని ఏడీ ప్రభాకర్ తెలిపారు. మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ప్రచార వాహనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే రిజిస్ట్రేషన్ చేసి తర్వాత సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.

పాఠశాలకు క్రీడ వస్తువులు వితరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్‌నగర్ ప్రాథమిక పాఠశాలకు శనివారం రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో క్రీడ పరికరాలు వితవరణ చేశారు. దాత రోటరీ సభ్యులు, పాఠశాల టీచర్ లక్ష్మీ నారాయణ, హెచ్‌ఎం సంతోషిరాణి, సభ్యులు పాల్గొన్నారు.

ఏవోకు సన్మానం

వర్ని: చందూరు మండల కేంద్రంలో శనివారం మండల వ్యవసాయశాఖ అధికారి రాజశేఖర్‌ను శనివారం చందూర్ సొసైటీ చైర్మన్ పేరం అశోక్ సన్మానించారు. విండో డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి భూమయ్య, నాయకులు అర్చనగారి సుదర్శన్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



బాల్కొండ: మండలకేంద్రంలోని పలువురు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు సంజీవ్‌గౌడ్, యూనిస్, విక్కీ, అన్వర్, ఇలియాస్, రాజేశ్వర్, అశోక్ , సతీష్, ఊశన్న పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండలంలో..

మోర్తాడ్: భీమ్‌గల్ మండలం జాగిర్యాల్‌లో బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.

వేల్పూర్ మండలంలో..

వేల్పూర్: మండలంలోని పడగల్, రామన్నపేట్ గ్రామాలలో పలు బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. నాయకులు మీసాల వసంత్‌రావు, తలారి జాన్, ఆర్మూర్ గంగారాం, బొంబాయి గంగాధర్, రాజేశ్, శోభన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ మండల కేంద్రంలో..



బాల్కొండ: మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శనివారం రాత్రి బీఆర్‌ఎస్ నాయకులు పంపిణీ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ రవి, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	మందిర (తెలుగు)-10.30 దేవకి నందన వాసుదేవ (తెలుగు)-1.15 7.30 జిబ్రా(తెలుగు)-4.05 10.25
స్క్రీన్-3 -	మెకానిక్‌రాకీ(తెలుగు)-12.15 6.45 10.00 లక్కీ భాస్కర్(తెలుగు)-3.30
స్క్రీన్-4 -	అమరన్(తెలుగు)-11.35 6.20 మెకానిక్‌రాకీ(తెలుగు)-3.05 లక్కీభాస్కర్(తెలుగు)-9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫ్యాషియన్)

స్క్రీన్-1	అమరన్ -10.30 4.25 10.30 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 7.40
స్క్రీన్-3	కంగువ(2డీ-తెలుగు)-10.30 4.30 10.40 అమరన్ -1.30 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ తెలుగు-11.50 3.15 6.40 10.10
స్క్రీన్-2	గ్లాడియేటర్-2 (తెలుగు)-12.10 మట్కా(తెలుగు)-3.35 7.00 క(తెలుగు)-10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 11.45 3.15 6.50 లక్కీ భాస్కర్(తెలుగు)-10.25
స్క్రీన్ -4	క(తెలుగు)-1.00 లక్కీ భాస్కర్(తెలుగు)-4.15 గ్లాడియేటర్(తెలుగు)- 7.30 అమరన్(తెలుగు)- 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800